www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



అమలాపురం డిఎస్‌పిగా మహేశ్వరరావు


ఎం మహేశ్వరరావు, డిఎస్‌పి

ప్రజాశక్తి-అమలాపురం

అనకాపల్లి దిశ డిఎస్‌పిగా విధులు నిర్వహిస్తున్న ఎం.మహేశ్వర రావు అమలాపురం డిఎస్‌పిగా రానున్నారు. ఇప్పటి వరకు అమలాపురం డిఎస్‌పిగా పనిచేసిన ఎం.అంబికా ప్రసాద్ రాజమహేంద్రవరం సౌత్ డిఎస్‌పిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహేశ్వరరావు అమలాపురం డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అమలాపురం దిశ డిఎస్‌పి సుంకర మురళీమోహన్ కూడా బదిలీ అయ్యారు. ఆయనకు మైలవరం డిఎస్‌పిగా పోస్టింగ్ ఇచ్చారు.

భూ హక్కు పత్రాల పంపిణీకి చర్యలు

▸ జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్

ప్రజాశక్తి-అమలాపురం

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష రీ సర్వే మూడో దశ అన్ని ప్రక్రియలు పూర్తి చేసి భూ హక్కు పత్రాలు పంపిణీకి చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి పలువురు ఉన్నతాధికారులు 26 జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూకు సంబంధించి ఇనాం, అసైన్డ్ భూముల పై హక్కుల కల్పన, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా టేక్ హోమ్ రేషన్ సంపూర్ణ పోషణ కిట్టుల పంపిణీ, వైద్య ఆరోగ్య శాఖ సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, నరేగా ద్వారా వేతన కూలీలకు సరాసరి వేతనాలు సరాసరి పని దినాలు కల్పన, నవర త్నాలు పేదలందరికీ ఇల్లు పట్టాల ప్లాట్ నెంబర్ సరిహద్దులతో సహ రిజిస్ట్రేషన్ తదితర అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మూడో దశ రీ సర్వే కు సంబంధించి డ్రాఫ్ట్ ఫైనల్ ఆర్ఒఆర్, స్టోన్ ప్లాంటేషన్ క్లారికల్ మాడ్యూల్స్ ప్రక్రియలు పూర్తి చేసి భూహక్కుపత్రాల పంపిణీకి సన్నద్ధం కావాలన్నారు. నరేగా పథకం ద్వారా వేతన జీవులకు పనులు కల్పించడంతో పాటు తద్వారా సమకూరిన మెటీరియల్ కాంపోనెంటుతో గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు. శ్రమశక్తి సంఘాలు, ఉపాధి కూలీల సమన్వయంతో నరేగా లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. బాల్యవివాహాల నిరోధం పై సమీక్షిస్తూ బాల్య వివాహ రహిత సమాజం కొరకు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలన బాలల పరిరక్షణ అంశాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. బాలల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. బాల్య వివాహ రహిత సమాజ స్థాపన దిశగా పాటుపడాలన్నారు. అదేవిధంగా గ్రామస్థాయి, మండల స్థాయిలల్లో బాల్య వివాహ నిర్మూలన అధికారులు బాల్య వివాహ నిర్మూలనలో అలసత్వం ప్రదర్శిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాలల పరిరక్షణ కమిటీల సభ్యులకు గ్రామ స్థాయిలలో బాల్య వివాహాల నిషేధ చట్టం పై విస్తత అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహ నిర్మూలన అవగాహన కార్యక్రమాల లోనూ స్థానిక ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసుకున్నట్లు అయితే బాల్య వివాహాల నిర్మూలనకు వారు కూడా ముందుకు వస్తారన్నారన్నారు. అలాగే గ్రామ స్థాయి లోనూ, ప్రజా కూడలి లోనూ బాల్య వివాహ నిర్మూలన సందేశాలతో ఫ్లెక్సీలు కాని హోర్డింగ్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో చైల్డ్ మ్యారేజ్ ప్రొబిషన్ ఆఫీసర్స్ కు అవగాహన కల్పించి వారి ద్వారా గ్రామస్థాయిలో ఉన్నటు వంటి చైల్డ్ మ్యారేజ్ నిర్మూలన అధికారులకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మండలాలలో ఎక్కడదేక్కడ హాట్ స్పాట్స్ బాల్య వివాహాలు ఎక్కడ ఎక్కువ జరుగుతాయో ఆయా ప్రదేశాలు గుర్తించి దీనిపై సంబంధిత ఎంపిడిఒ తగు చర్యలు చేపట్టాలన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్స్ బడి బయటపిల్లలు గుర్తించే బాధ్యత ఎంఇఒలు చేపట్టాలన్నారు. మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి మీటింగ్ నిర్వహించుటకు కన్వీనర్‌గా ఎంపిడిఒ ఐసిడిఎస్ అధికా రులు భాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సిహెచ్.సత్తిబాబు, సిపిఒ వెంక టేశ్వర్లు, నోడల్ అధికారి భీమేశ్వరరావు, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, డిపిఒ వి.కష్ణకుమారి, డిఇఒ ఎం.కమల కుమారి, డిఆర్‌డిఎ పీడీ వి.శివశం కర్ ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు

రెండో రోజుకు యుటిఎఫ్ దీక్షలు

ప్రజాశక్తి-అమలాపురం

ఆర్థిక బకాయల సాధనకై ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దశల వారీ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్ ముందు రెండవ రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌టివిఎఎస్.సుబ్బారావు అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నాలుగు సంవత్సరములుగా ప్రభుత్వం నుంచి రావలసిన డిఎ, ఎరియర్లు, పిఆర్‌సి ఎరియర్లు, సరెండర్ లీవు ఎరియర్ల వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ సొమ్ములను ప్రభుత్వం తన సొంత అవసరాలకు వాడుకుని కనీసం లోన్లు, పార్ట్ ఫైనల్ కూడా చెల్లించలేని స్థితిలో ఉంది. వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 23 వేల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కేవలం 6100 పోస్టులు మాత్రమే భర్తీ చేయడం విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమే అని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి రద్దు చేసుకున్న అప్రెంటిస్ విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టాలనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను పూర్తి స్థాయిలో రెగ్యులర్ స్కేల్ తో నియామకాలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి.సురేంద్ర కుమార్, జిల్లా కోశాధికారి సిహెచ్.కేశవరావు, జిల్లా కార్యదర్శులు పెన్నాడ శ్రీనివాసరావు, ఎం.ప్రదీప్ కుమార్, కె.శ్రీనివాసరావు, బాలాజీ సీనియర్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కారెం వెంకటేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు.వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దీక్ష శిబిరంలో యుటిఎఫ్ నాయకులు

సెర్ప్ ఉద్యోగుల సమ్మె విరమణ

ప్రజాశక్తి-అమలాపురం

తొమ్మిది రోజుల నుంచి కలెక్టర్ కార్యాలయం వద్ద సెర్ప్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెను గురువారం విరమించారు. బుధవారం రాత్రి రాష్ట్ర సెర్ప్ ఉద్యోగుల నాయకులతో రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, సజ్జల రామకష్ణారెడ్డి , ప్రభుత్వ సలహాదారులు చంద్రశేఖర్ , గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి చర్చలు జరిపినట్లు తెలిపారు. అదేవిధంగా స్పెషల్ సిఎస్ సెర్ప్ సిఇఒతో జిఒఎమ్ ఫైల్ రెడీ చేయాలని మంత్రులు చెప్పడంతో రాష్ట్ర జెఎసి నాయకులు పిలుపు మేరకు సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సంఘం నాయకులు డి. వరాల బాబు, ముత్తాబత్తుల వెంకటేశ్వరరావు, కెవిపి.ప్రసాద్ తెలిపారు. గురువారం నుంచి విధులకు హాజరవుతున్నట్లు డిఆర్‌డిఎ పీడీకి తెలియజేశారు. సమ్మెకు సహకరించిన వివిధ ప్రజాసంఘాల నాయకులకు, తోటి ఉద్యోగులకు, విఒఎలకు కతజ్ఞతలు తెలిపారు.


హాజరవుతున్నామని డిఆర్‌డిఎ పీడీకి విధులకు తెలియజేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

80 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -ఆత్రేయపురం

ర్యాలి గ్రామంలో స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద గురువారం అనూస్ స్వచ్ఛంద సంస్థ మరియు కొత్తపేట గౌతమి నేత్రాలయం వారి ఆధ్వర్యంలో 80 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు అందజేశారు. హైదరాబాద్ కి చెందిన శ్రీ శక్తి గ్రూప్ అధినేత డివి.మనోహర్ సౌజన్యంతో కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ కె.వీరబాబు ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు అవసరమైన వారికి మందులు మరియు కళ్లద్దాలను డి.మనోహర్ ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మోహిత్, రవీంద్ర, శ్యామ్ పాల్గొన్నారు

కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు అన్యాయం

సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమలాపురం

ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో మన రాష్ట్రానికి ముఖ్యంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించిన ఎలాంటి ప్రతిపాదనలు బడ్జెట్లో లేవని, జిల్లా కూడా తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో కొనసాగించే విషయం గాని, పోలవరం నిర్వాసితుల విషయం గాని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కడప ఉక్కు ఫ్యాక్టరీ, అమరావతి రాజధానికి నిధులు, విభజన హామీల ప్రస్తావన వంటి తదితర ఏ అంశాలు ఈ బడ్జెట్లో లేకపోవడం మరొకసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచించటానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని స్పష్టమవుతున్నదన్నారు. ఏళ్ల తరబడి కోనసీమ రైల్వే లైన్ గల సాకారం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయన్నారు. ఈ బడ్జెట్ లో కూడా అరకొర నిధులు కేటాయించడం బిజెపికి జిల్లా పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరి బయటపడిందన్నారు. కొత్త జిల్లాల విభజనలో భాగంగా జిల్లా అభివద్ధికి ప్రధానంగా నిధులు కేంటాయించకపోవడం జిల్లాల అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించక పోవడం అన్యాయమని అన్నారు.కొబ్బరి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని అనేక ఏళ్లుగా డిమాండ్ ఉన్నప్పటికీ దానికి కూడా నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. మొత్తంగా ఈసారి కూడా ఈ జిల్లా అభివద్ధికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని ఆయన దుయ్యబట్టారు. భవిష్యత్తులో కలిసివచ్చే రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలను కలుపుకొని జిల్లాకి అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల చెట్ల తొలగింపు కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామచంద్రపురం శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పామర్రు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి లో గల 11 కెవి కూళ్ళ ఫీడర్ లైనుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆ పరిధిలోని చెట్టు కొమ్మలను తొలిగించుటకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు దీని వలన కూళ్ళ, తమ్మాయపాలెం, నరజాడ ,కోరుమిల్లి , మాచర, వాకతిప్ప గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.వై.విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. **కాట్రేనికోన** నేడు (శుక్రవారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవికుమార్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాట్రేనికోన సబ్ స్టేషన్ పరిధిలో చెట్లు తొలగింపు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని కాట్రేనికోన టౌన్, వేట్లపాలెం, జికె పోరా, గెద్దనాపల్లి, కొండలేశ్వరం, దొంతుకుర్రు, కొప్పుగుంట, పల్లం, కందికుప్ప, పల్లంకూరు, బలుసు తిప్ప, మొల్లేటి మొగ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని రవికుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

కార్టూ'నిజం'



ఈ రికార్డును మాత్రం భవిష్యత్‌లో ఏ సర్కారూ బ్రేక్ చేయలేదేమో సార్..!!!

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో పేదలకు నష్టం

ప్రజాశక్తి-మండపేట

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా పేదలు నష్టపోతున్నారు. నియోజకవర్గ పరిధిలో 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగిస్తున్నవారు జగ్జీవన్ జ్యోతి పథకానికి, 45 ఏళ్ళ దాటిన మహిళలు చేయూత పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఐతే వారు ఇచ్చిన ఆధార్ కార్డును విద్యుత్తు శాఖ ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఒకటి కంటే ఎక్కువగా వారికి సంబంధంలేని కరెంట్ మీటర్లకు లింక్ చేస్తూ డాటా ఎంట్రీ చేయడంతో లబ్ధిదారులు ఇబ్బందుల్లో పడ్డారు. వారి ఆధార్ నంబర్ ప్రకారం 200 యూనిట్లకు పైగా వినియోగించినట్లుగా ఇపిడిసిఎల్ వెబ్ సైట్లో చూపిస్తోంది. వారి ఆధార్ పలు విద్యుత్తు కనెక్షన్లు లింక్ అయ్యి ఉండటంతో వారి కుటుంబ సభ్యులకు రావాల్సిన ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాయి. ఈ కనెక్షన్లు తమవి కావని నిరూపించుకోకపోతే అనర్హుల జాబితాలో పడే ప్రమాదం ఉందని ప్రభుత్వాధికారులు చెబుతుండడంతో సచివాలయాలు, విద్యుత్ కార్యాలయాలు, అధికారపార్టీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు . ఈ అంశంపై విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి వివరాలు అడగ్గా వారి ఆధార్ కార్డుతో పలు విద్యుత్తు కనెక్షన్లు లింక్ అయ్యి ఉన్నాయని చెబుతున్నారు. వాటి లింక్ తొలగించు కోవాలంటే సచివాలయానికి వెళ్లి కనెక్షన్కు రూ.35 చొప్పున చలానా కట్టి ఆ కనెక్షన్లతో తనకు ఏవిధమైన సంబంధం లేదనిదరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఆ దరఖాస్తులను విద్యుత్ కార్యాలయంలో అందజేయాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు చేసిన తప్పిదానికి తాము కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు.


విద్యుత్‌శాఖ కార్యాలయంలో క్యూకట్టిన వినియోగదారులు

టిడిపికి అండగా బిసిలు

ప్రజాశక్తి -మామిడికుదురు

టిడిపికి అండగా నిలిచేది బిసిలేనని శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. పాశర్లపూడిలో మండల టిడిపి అధ్యక్షులు మొలేటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జయహో బిసి కార్యక్రమానికి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు టిడిపి వెన్నంటి వుంటుందని అన్నారు. టు మెన్ కన్వీనర్ హరీష్ మాధుర్ జగన్ ప్రభుత్వంలో బిసిలపై అధిక దాడులు జరిగాయని ప్రశ్నించిన వారిని అణగతొక్కిన పార్టీ వైసీపీ అనిపేర్కొన్నారు. టిడిపి, జనసేన పార్టీల ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని అన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిసిలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని తెలిపారు. అన్నివర్గాలకు ఉపయోగపడే విధంగా సూపర్ సిక్స్ పథకాలను టిడిపి తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మద్దా చంటి, జె. శ్రీనివాస్ రాజా, అడభాల తాతకాపు, బోణం బాబు, కడలి నూకరాజు, డివివి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** రాష్ట్రంలో ఎప్పుడూ బిసిలకు అండగా నిలిచిన పార్టీ టిడిపియేనని శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం కాట్రేనికోన వ్యాస మూర్తి కళ్యాణ మండపంలో బిసి సెల్ అధ్యక్షుడు గుబ్బల చంద్రరావు అధ్యక్షతన జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్డి సుబ్రమణ్యం పాల్గొని మాట్లాడుతూ బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు తెలుగుదేశం పార్టీ ఒక్కటే కషి చేస్తోందన్నారు. : అమలాపురం పార్లమెంటు ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి అన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జి దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిసిలంతా ఐకమత్యంతో టిడిపి జనసేన ఉమ్మడి పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పిఎసి సభ్యులు పితాని బాలకష్ణ, రాష్ట్ర కార్యదర్శులు నాగిడి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు , చెయ్యేరు సర్పంచ్ , చెల్లి సురేష్, గుత్తుల సాయి, తదితరులు పాల్గొన్నారు.


పాశర్లపూడి సభలో మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

దింపు కార్మికునికి సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

మానేపల్లి ఇందిరా కాలనీకి చెందిన దింపు కార్మికుడు దిడ్ల నరసింహారావు చెట్టు మీద నుంచి పడిపోవడంతో కాలు పూర్తిగా తొలగించడంతో నిస్సహాయ స్థితిలో ఉన్నారు. గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసమితి అధ్యక్షులు కట్టా భాస్కర్ మరియు గ్రూప్ సభ్యులు గురువారం బాధితునికి రూ.54 వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో పితాని నరసింహారావు, గుబ్బల శ్రీనివాస్, సభ్యులు కట్టా నాగమల్లేశ్వరరావు, కడలి రాము, కుక్కల రాము, కట్టా శ్రీను, గుత్తుల మురళి, చెల్లుబోయిన దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న గల్ఫ్ యువశక్తి సేవా సమితి

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ముమ్మిడివరం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి.గంగాభవాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులల్లో ప్రవేశాల్లో భాగంగా ముమ్మిడివరం గురుకుల బాలికల పాఠశాలలో 5వ తరగతిలో చేరితే ఇంటర్ పూర్తి చేసిన తరువాత సర్టిఫికెట్ తో బయటకు రావచ్చున్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం మార్చిలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న వారికి మాత్రమే ఇంటర్ ప్రవేశ పరీక్ష ఉంటుం దన్నారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 23 వరకు ఆన్ లైన్‌లో లేదా నేరుగా గురుకుల పాఠశాలను సందర్శించి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు చేసు కున్న వారికి ప్రవేశ పరీక్షా మార్చి 10న జిల్లాలో ఎంపిక చేసిన కేంద్రాల్లో ఒఎంఆర్ విధానంలో పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.లక్షలోపు ఉండి, తెల్ల రేషన్ కార్డు దారులై ఉండాలన్నారు.

పేదల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పేదలను సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ముమ్మిడివరం ఎంపిపి కోలా గంగాభవాని పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు గురువారం ఎంపిపి గంగా భవాని అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎఎన్.శ్రీనివాస్ 2023-24 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్ మరియు 2024-25 అంచనాల బడ్జెట్ ను ప్రవేశపెట్టగా, బడ్జెట్‌ను ఎంఒఓ రమణ శ్రీ చదివి వినిపించారు. వార్షిక ఆదాయం(రాబడి) రూ.23కోట్ల40 లక్షల 13 వేలుగా అంచనాలు రూపొందించారు. వ్యయం(ఖర్చు) రూ.23 కోట్ల 39 లక్షల 67 వేలుగా అంచనా రూపొందించి, మిగులు బడ్జెట్ రూ.46 వేల గా అంచనాలు తయారు చేశారు. వీటిని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యుడు సభ్యుడు కుడిపూడి శివ శంకరరావు వైస్ ఎంపిపి పాము నాగమణి, సర్పంచులు మట్టపర్తి సత్యనారాయణ, మిమ్మితి చిరంజీవి(అనాతవరం), మోకా రామారావు(అయినాపురం), ఎంపిటిసి సభ్యులు బొంతు శ్రీనివాస్‌తో పాటు పిఆర్ ఎఇ శ్రీనివాస్, ఇరిగేషన్ ఎఇ మౌనిక తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి


ఉత్తమ ప్రాజెక్టులతో ఎంపికైన విద్యార్థులు

వైజ్ఞానిక ప్రాజెక్టుల ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం

దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో కోనసీమ జిల్లా నుంచి ఎంపికైన మూడు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో నిర్వహించిన దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో కోనసీమ నుంచి ఎంపికైన మూడు ప్రాజెక్టులతో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచడం జిల్లాకే గర్వకారణమని అన్నారు ఇందులో వన్నె చింతలపూడి జెడ్‌పి ఉన్నత పాఠశాల, నేదునూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల టాప్ 5 ,6 క్యాటగిరీలో నగదు బహుమతి ప్రశంసా పత్రం గెలుచుకుని ఉత్తమ ప్రదర్శనలుగా నిలిచాయన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అమలాపురం ప్రోత్సాహక బహుమతికి ఎంపికైందన్నారు. వీరిని కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిఇఒ ఎం.కమల కుమారి తదితరులు ప్రశంసించారు.


ఎంపిడిఒలు బాధ్యతల స్వీకరణ


పి.గన్నవరం ఎంపిడిఒగా బాధ్యతలు తీసుకున్న త్రిశూలపాణికి అభినందనలు చెబుతున్న సిబ్బంది

ప్రజాశక్తి -యంత్రాంగం

జిల్లాలో పలు మండలాల్లో బదిలీపై వచ్చిన ఎంపిడిఒలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వివరాలు ఇవి..

రామచంద్రపురం మండల ఎంపిడిఒగా ఎన్‌వి.రామచంద్రమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం నుంచి ఎన్నికల బదిలీలో భాగంగా రామచంద్రపురం ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. ఆయనను కార్యాలయ సిబ్బంది ఎఒ చాగంటి సుబ్రమణ్యం, ఇఒపిఆర్‌డి సలెట్ రాజు, సీనియర్ అసిస్టెంట్ లాజర్, పలు గ్రామాల కార్యదర్శులు కలిసి అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎంపిడిఒ కీర్తి స్పందన విశాఖపట్నం జిల్లాలోని పరవాడకు బదిలీపై వెళ్లారు. **మామిడికుదురు (పి.గన్నవరం)** పి.గన్నవరం ఎంపిడిఒగా సిహెచ్.త్రిశూలపాణి గురువారం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను మండల పరిషత్ సిబ్బంది,పరి పాలనాధికారి, ఇఒపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులు కలసి అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసి ఎంపిడిఒ భారతి విశాఖ జిల్లా బదిలీపై వెళ్ళారు. **కొత్తపేట** కొత్తపేట మండలం ఎంపిడిఒగా కందుల వాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలం నుంచి ఆమె బదిలీపై కొత్తపేట విచ్చేశారు. కొత్తపేట ఎంపిడిఒ కార్యాలయ పాలనాధికారి హరికృష్ణ రెడ్డి తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. . ఇంతవరకు కొత్తపేటలో పనిచేసిన ఎంపిడిఒ మహేశ్వర రావు బదిలీపై వెళ్లారు. **మామిడికుదురు** ఎంపిడిఒగా ఎస్.వేణు గోపాల్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. పరిపాలనాదికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, కార్యాలయ ఉద్యోగులు, పంచాయతి కార్యదర్సులు పుష్ప గుచ్చాలు అందచేచి శుభాకాంక్షలు తెలిపారు. ఈయన ఏలూరు జిల్లా బుట్టాయ గూడెం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇంత వరకు ఇక్కడ విధులు నిర్వహించిన కె.వెంకటేశ్వరరావు విశాఖ జిల్లాకు బదిలీ అయ్యారు.


మామిడికుదురు ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరిస్తునన ఎస్.వేణు గోపాల్ రెడ్డి


రామచంద్రపురం మండలం ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామచంద్రమూర్తి


కొత్తపేట ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరిస్తున్న కందుల వాణి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-కొత్తపేట

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నట్లు కొత్తపేట ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు గ్రామానికి చెందిన చీమల మాధవరావు తన తండ్రి నరసింహారావు కలిసి తన ద్విచక్ర వాహనంపై వాడపాలెం గ్రామంలో తన బంధువుల ఇంటికి వచ్చారు. వారు తిరిగి తన ఇంటికి వెళ్తుండగా పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలానికి చెందిన ఆటో డ్రైవర్ బండి మోషే తన ఆటోతో పలివెల వైపు వస్తుండగా మార్గమధ్యలో చౌదరిపురం సత్తెమ్మ తల్లి గుడి సమీపంలో ఎదురెదురుగా వచ్చి ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మాధవరావు(43)ఆటోపై వస్తున్న మోషే(35) ఇద్దరూ సంఘటన స్థలంలోనే మతి చెందారు. నరసింహారావుకు బలమైన గాయాలు తగలడంతో వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు. సంఘటన ప్రాంతాన్ని ఎస్ఐ పరిశీలించి మతదేహాలను పంచనామా నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దాడి ఘటనలో ముగ్గురికి రిమాండ్

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం లక్ష్మీ కళ్యాణ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో వెయిటర్‌పై దాడి ఘటనలో రొంగలి ఈశ్వరవీరగణేష్, పోసిన వీరభార్గవ్, తోట దీపక్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని నార్త్‌జోన్ ఇన్‌ఛార్జి డిఎస్‌పి కిషోర్‌కుమార్ తెలిపారు. గురువారం గోకవరం పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. రెస్టారెంట్ వద్ద బుధవారం సాయంత్రం బిర్యానీ కోసం ముగ్గు వ్యక్తులు వెళ్లారు. రెస్టారెంట్ వెయిటర్ పులపర్తి రాజు ఒక బిర్యానీ రూ.200 అని వారికి తెలిపాడు. బిర్యానీ రూ.150 అంటూ వారు వెయిటర రాజుపై వాగ్వాదానికి దిగారు. పక్కనే ఉన్న గాజు డ్రింక్ బాటిల్‌ను పగులగొట్టి రాజుపై దాడి చేశారు. తీవ్ర గాయాలైన రాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి సిబ్బంది నుంచి సమాచారం అందుకున్న గోకవరం పోలీసులు వెంటనే స్పందించారు. ఈ కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామని డిఎస్‌పి తెలిపారు. వివిధ పత్రికల్లో బ్లేడ్ బ్యాచ్ దాడి చేసిందటూ వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. ఇవి పూర్తిగా అవాస్తమని తెలిపారు. రెస్టారెంట్ సిబ్బందికి, నిందితులకు గతంలో కూడా ఎప్పుడూ పరిచయాలు లేనట్లుగా తమ విచారణలో తేలిందన్నారు. ఈ ఘటన అప్పటికప్పుడు జరిగిందన్నారు.

వీధి బాలల రక్షణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

తల్లిదండ్రులు లేక అనాథల్లా వీధుల్లో తిరుగుతున్న బాలలను గుర్తించి వారికి పునరావాసం కల్పించడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నట్లు జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వీధి బాలల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వీధి బాలల గుర్తింపుగాను పోలీస్ శాఖతోపాటు తమ సంస్థ కూడా నిరంతరం అన్వేషణ చేస్తుందని అన్నారు. ఇందుకుగాను ప్రత్యేక డ్రైవ్ కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. వీధి బాలలను చిన్నతనంలో గుర్తించి సరైన మార్గంలో పెట్టకపోతే వారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. పిల్లలు భారంగా అనిపించినా లేదా వయస్సు కాకుండా గర్భం దాల్చి కన్న పిల్లలను తమ సంస్థ ద్వారా పిల్లలు లేని దంపతులకు చట్టరీత్యా దత్తత ఇచ్చి పరోక్షంగా వీధి బాలలు లేకుండా చేస్తున్నామని వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, శ్రీనివాసరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజుకు న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎపి ల్యాండ్ టైటిల్ యాక్టర్ రద్దు కోరుతూ ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిర్వహిస్తున్న దీక్షలు గురువారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టంశెట్టి పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని 624 సివిల్ కోర్టులు పరిష్కరించలేని లావాదేవీలు కేవలం 24 మంది టైటిలింగ్ అధికారులు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. న్యాయ శాస్త్రంలో ఎటువంటి అనుభవం లేని రెవెన్యూ అధికారులు టైటిలింగ్ అధికారులుగా నియమించడం వల్ల అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉందన్నారు. యాక్ట్ రద్దు చేసే వరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదని, మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. న్యాయవాదులు కొల్ల వీర్రాజు, ఆకుల హరిబాబు, మళ్ల గంగాధర్, రవణం వెంకట్రావు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, మంజుష ఉన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-అమలాపురం

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలో మొగళ్లమూరు బ్రిడ్జి నుండి- తూర్పులంక బ్రిడ్జి వరకు ఎపి ఆర్‌ఆర్‌పి నిధులైన సుమారు రూ.కోటి 91 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును మంత్రి విశ్వరూప్, ఎంపి చింత అనురాధలు ప్రారంభించారు. ఆదివిడంగా మొగళ్లమూరు గ్రామ నంద గోగునా పేటలో ఎంపి లాడ్స్ నిధులైన రూ.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును వారు ప్రారంభించారు. ఒఎన్‌జిసి కాకినాడ సిఎస్ఆర్ నిధులైన రూ.35 లక్షల అంచనా వ్యయంతో తుమ్మలపల్లి గ్రామంలో నిర్మించదలచిన 60 వేల లీటర్ల తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదుపరి మనబడి నాడు నేడు పథకం కింద కొమరగిరిపట్నంలో నాబార్డ్ సుబ్బారావు పంతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రూ.84 లక్షల నిధులతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ ప్రారంభించారు. బెండమూర్లంక రెల్లుపల్లి సిసి రోడ్లు వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ మండల పరిధిలో కొమరగిరిపట్నం రోడ్డు తప్ప మిగిలిన అతి ప్రధానమైన రహదారులన్నింటినీ నిర్మించుకున్నామని అన్నారు. సిఎం జగన్ ఆధ్వర్యంలో నేడు అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ కోనసీమలో తాగునీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించే దిశగా స్థానికంగా చమురు సహజవాయువుల నిక్షేపాలను వినియోగించుకుంటున్న ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులతో ప్రజల దాహార్తిని పూర్తి స్థాయిలో తీర్చేందుకు పలు ఓవర్ హెడ్ ట్యాంకులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో నాలుగు ట్యాంకులకు శంకుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, పురపాలక సంఘ వైస్ ఛైర్మన్ నాని రాజు, ఎంపిడిఒ కృష్ణమోహన్, తహశీల్దార్ ప్రసాదు, ఎంపిపి ఇళ్ళ శేషారావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కె. గౌతమి ఎంపిటిసి సభ్యుడు మాకే కృష్ణమూర్తి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



కొమరగిరిపట్టణంలో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్ ఎంపి చింతా అనురాధ తదితరులు



పట్టణంలో ప్రగతియూనిట్ ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి తోట తదితరుల

అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి సాధించాలి

ప్రజాశక్తి-మండపేట

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. స్థానిక రావుల పేటలోని అక్కల మల్లేశ్వరలింగం ఆస్పత్రి సమీపంలో మెప్మా ఆధ్వర్యంలో పట్టణ సమాఖ్య సభ్యురాలు నేదూరి శ్రీదేవి ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి యూనిట్ (ఆర్టిఫిషియల్ జ్యుయలరి) కేంద్రాన్ని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మండపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. వాటిని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్, చిట్టూరి సతీష్, దుర్గ, మొండి భవాని, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, ఇంఛార్జ్ కమిషనర్ టి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

రహదారిని ఆధునికీకరించాలని ఆందోళన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అమలాపురం-చల్లపల్లి ప్రధాన ఆర్ అండ్ బి రహదారి అధ్వానంగా మారి అనేక ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ చల్లపల్లి గ్రామస్తులు గురువారం ఆందోళనకు దిగారు. ఎస్.యానాం రవ్వ ఆన్ షోర్ ప్లాంట్ అన్ లోడింగ్ పాయింట్ కు వెళుతున్న ఆయిల్ ట్యాంకర్ లను అడ్డుకొని ఆందోళన నిర్వహించారు. సవరప్పాలెం నుంచి ఎస్.యానాం వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిస్థాయి అధ్వానంగా మారినా సంబంధిత రవ్వ ప్లాంట్ యాజమాన్య సంస్థ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. దీని కారణంగా రోజూ వాహన చోదకులు ప్రమాదాల బారిన పడి గాయాలు పాలవుతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిని ఆధునికరించాల్సిన బాధ్యత రవ్వ యాజమాన్య సంస్థకు ఉన్నప్పటికీ కాలయాపన చేస్తున్నారని మండి పడ్డారు. పూర్తిస్థాయిలో రహదారిని ఆధునికీకరించాల్సి ఉన్నా తాత్కాలికంగా మరమ్మ తులు చేస్తున్నారు తప్ప రహదారిని ఆధునికీకరించడం లేదన్నారు. పూర్తి స్థాయిలో రహదారిని ఆధునికరిస్తామని హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామ న్నారు. ఆందో ళనలో నాయకులు ఇసుక పట్ల రఘుబాబు, భోగిశెట్టి నర్సింగ్, దంగేటి బాబులు, కుం పట్ల నరసింహారావు, పోలిశెట్టి కిష్టయ్య, సుంకర చిన్నబ్బాయి, ఆకుల జోగయ్య నాయు డు తదితరులు ఉన్నారు. రాత్రయినా ట్యాంకర్ల అడ్డుకొని ఆందోళన కొనసాగిస్తున్నారు.



విజయారావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి శ్రేణులు

ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకుడు విజయారావుకు సత్కారం

ప్రజాశక్తి-అంబాజీపేట

టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నం బాల విజయారావు ను ఇరుసుమండ గ్రామంలో ఆయన స్వగహం వద్ద గురువారం టిడిపి, జనసేన శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక అందజేసి స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, నియోజకవర్గ త్రిసభ్య కమిటీ సభ్యులు డొక్కా నాథ్‌బాబు, జివి.రాఘవులు, బొంతు పెదబాబు, శిరిగినీడి వెంకటేశ్వరావు, దువ్వూరి సురేష్, ఎంబిసి సభ్యులు యడ్లపల్లి తుక్కియ్య,సర్పంచ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత బాబ్జికి పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

నడిపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు అధికారి బాబ్జి కుటుంబ సభ్యులను గురువారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. బాబ్జి తల్లి అయిన సూర్యావతి ఇటీవల మరణించారు. బాబ్జిని పరామర్శించిన వారిలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, నాయకులు అల్లాడ శరత్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యాచరణ

ప్రజాశక్తి-మామిడికుదురు

'గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ' కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ వాదులను పార్టీలోకి ఆహ్వానించి పార్టీ బలోపేతం దిశగా కార్యాచరణ చాపడతామని పిసిసి జనరల్ కార్యదర్శులు మాచవరపు శ్రీమన్నారాయణ, మహమ్మద్ ఆరీఫ్ అన్నారు. మామిడికుదురులో మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ ఆధ్యక్షతన గురువారం కార్య కర్తల సమావేశం జరిగింది. పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ వంటెద్దు బాబి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియపరిచి పార్టీలోకి ఆహ్వానించాలన్నారు. సమావేశంలో ములపర్తి మోహనరావు, నెల్లి వెంకటరమణ, చిట్టాల జోగేశ్వరరావు, శివశర్మ, కుడిపూడి శ్రీనివాస్, అడ్డగళ్ల నారాయణ మూర్తి తదితరులు పాలుగున్నారు.



మామిడికుదురు సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ముమ్మిడివరం పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలందరు కృషి చేయాలని ముమ్మిడివరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గెడ్డం సురేష్ బాబు మండల బాధ్యులు అన్నారు. మండల కమిటీలు బూత్ కమిటీలలో తక్షణమే నియమించి పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగర పంచాయతీ పరిధిలోని పార్టీ నాయకుడు జగ్గప్ప రాజు నివాసంలో గురువారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ సురేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండల బాధ్యులు మండల కమిటీలు బూత్ కమిటీలలో తక్షణమే నియమించి పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాట్రేనికోన మండల పార్టీ అధ్యక్షుడు అయితాబత్తుల పండుబాబు, దివి వెంకన్నబాబు(ముమ్మిడివరం) డిసిసి ఉపాధ్యక్షుడు భాస్కర రావు ధర్మారావు రాజాజీ బాలకష్ణ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలి: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రామచంద్రపురం

త్వరలో జరగనున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితాలో తమ ఓటును పరిశీలించుకోవాలని రామచంద్రపురం ఆర్‌డిఒ ఎస్.సుధా సాగర్ తెలియజేశారు. నెం. 42 రామచంద్రపురం నియోజకవర్గంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 ప్రీ రివిజన్ యాక్టివిటీస్ పై ఆయన సమావేశం నిర్వహించారు. జనవరి. 22 న ప్రచురించిన ఓటర్ల జాబితాలు నియోజక వర్గములో అందరూ బిఎల్‌ఒల వద్ద ఉన్నాయని ప్రతి ఒక్కరు పరిశీలించుకుని ఫిబ్రవరి1 నాటికి 18 సంవత్సరములు నిండి, ఓటు లేకపోతే కొత్త ఓటు కి నమోదు దరఖాస్తుచేసుకోవాలని తెలియజేశారు. సమావేశానికి టిడిపి తరుపునకడియాల రాఘవన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి కోట శ్రీనివాసరావు, జనసేన నుండి గొల్లపల్లి కష్ణ సత్యవాడ శ్రీహరి పంతులు తదితరులు పాల్గొన్నారు.

'సామూహిక ఎలుకల నిర్మూలనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జిల్లా వ్యాప్తంగా చేపట్టే సామూహిక ఎలుకల నిర్మూలనలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు కోరారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త భవాని అధ్యక్షతన జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు వ్యవసాయ అధికారుల సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న జరుప తలపెట్టిన సామూహిక ఎముకల నిర్మూలనలో జిల్లాకు 863 కేజీ ల బ్రొమోడయోలిన్ మందు కేటాయించ బడిందని, వీటిని రైతులకు ఉచితంగా అందిస్తారన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కౌన్సిలర్ లలిత మృతి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ నక్కా లలిత (37) గురువారం మృతి చెందారు. ఆమె మృతికి వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు, పార్టీ సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తీవ్ర సంతాపం తెలిపారు. కౌన్సిలర్ లలిత ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె మృతికి వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోజెస్, గోకిన సునేత్రాదేవి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

యానాం వార్తలు

నష్ట పరిహారం కోసం ఐక్య పోరాటం

ప్రజాశక్తి - యానాం

ఎఎన్జిసి చమురు సంస్థ నుండి మత్స్యకారులకు రావలసిన వేట నష్టపరిహారం తక్షణమే అన్ని పార్టీలు కలిసి పోరాడుతామని అఖిలపక్ష సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయా పార్టీల ప్రతినిధులు తెలిపారు. గురువారం స్థానిక గాజుల వీధిలో ఉన్న పార్వతీశ్వరమ్మ మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలు చేపల వేట జీవనాధారంగా జీవిస్తున్నారని చేపల వేటకు వెళ్లకుండా ఉండడానికి ఒఎన్జిసి చమురు సంస్థ నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండగా నష్టపరిహారం ఇవ్వకుండ కాలయాపన చేయడాన్ని వారు ఖండించారు. సుమారు రూ.23 కోట్ల నష్టపరిహారం ఉపాధి కోల్పోయిన బాధితులు మత్స్యకారులకు అందించడంలో పుదుచ్చేరి ప్రభుత్వం విఫలమైందని వారు తెలిపారు. స్థానిక అధికారులు నిర్లక్ష్యం కారణంగా కూడా నష్టపరిహారం అందకపోవడాన్ని వారు ఆరోపించారు. అఖిలపక్షాలు అందరినీ కలుపుకొని మత్స్యకారులకు అండగా ఉండి నష్టపరిహారం అందేటట్లు పోరాటం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తుల గోవింద జయ రామారావు, బిజెపి పార్టీ ప్రెసిడెంట్ కనకాల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాడి సత్తిబాబు, మల్లాడి బీరస్వామి, బిఎస్‌పి నాయకులు ధూళిపూడి మధు, శ్రీమంతుల శ్రీధర్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొండమూరి హరి, దవులూరి పతి, ఆరిశెట్టి రాజేష్, ప్రెస్సింగి రాంబాబు, దుగ్గుదుర్తి అనిత పాల్గొన్నారు.

యానాం నూతన ఎస్‌పిగా రాజశేఖరన్

ప్రజాశక్తి - యానాం

యానాం నూతన ఎస్‌పిగా రాజశేఖరన్‌ను నియమిస్తూ అండర్ సెక్రెటరీ హేరన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు యానాం ఎస్‌పిగా పని చేసిన రఘునాయుగం పుదుచ్చేరిలోని స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు.



నాగేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న గ్రామస్తులు

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ కామరాజుపేట ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కడలి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆ పాఠశాలలో నాగేశ్వరరావు, వెంకట సత్య భానుమతి దంపతులను జెడ్‌పిటిసి సభ్యులు సంపదరావు, ఎంపిటిసి సభ్యులు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, వంగా గిరిజ కుమారి, గ్రామస్తులు ఉపాధ్యాయులు దుశ్శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పిఎంసి ఛైర్మన్ తాళ్ల శ్రీనివాసరావు, యుటిఎఫ్, ఎస్ టి యు నాయకులు ఎ.సురేష్, చిక్కం మైనర్‌బాబు, ఎన్.రుషేంద్రకుమార్, గ్రామస్తులు దోనిపాటి శ్రీనివాసరావు, జనిపెల్ల శివాజీ దితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికలకు సమాయత్తం కావాలని అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. భీమనపల్లిలో మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఇంటి వద్ద గురువారం లంకే భీమరాజు అధ్యక్షతన 9,10 టిడిపి క్లస్టర్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలకు ముందు పార్టీ పరంగా చేపట్టే కార్యక్రమాలపై కార్యకర్తలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆరిగెల నానాజీ, నియోజకవర్గ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు గుత్తు ల నాగేశ్వరరావు, గ్రామ కమిటీల అధ్యక్షులు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.



హరీస్‌ను సత్కరిస్తున్న రాష్ట్ర ఎస్‌సిసెల్ నాయకులు పెదపూడి

గంటి హరీష్‌కు సత్కారం

ప్రజాశక్తి-అంబాజీపేట

రాష్ట్ర టిడిపి ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన పెదపూడి శ్రీనివాసరావు గురువారం అమలాపురం టిడిపి పార్లమెంటు ఇన్‌చార్జ్ గంటి హరీష్ మాథూర్‌ను మర్యాద పూర్వకంగా కలశారు.

ఈ సందర్భంగా గంటి హరీష్‌ను శాలువాతో సత్కరించారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్, తిరుమనాథం వీర హనుమంతరావు, గుంటూరు మురళి కృష్ణరాజు, మందా రాజేష్, పెచ్చెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీని పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి-అమలాపురం

లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం అల్లవరం ఎంపిడిఒ బి.కృష్ణ మోహన్ అల్లవరం గ్రామంలో పరిశీలించారు. ఫిబ్రవరి నెలలో పింఛన్ పంపిణీ నిమిత్తం అల్లవరం మండలం పరిధిలోని 23 సచివాలయాల్లోని 9676 మంది పింఛన్ దారులకు గాను రూ.2,82,10,000 ఆయా కార్యదర్శుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వారు బుధవారం పింఛన్ సొమ్మును డ్రా చేశారు. అనంతరం పింఛన్ సొమ్మును ఫిబ్రవరి 1వ తేదీన ఉదయం 5 గంటల నుంచి వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు రూ.3000 వంతున పంపిణీ అందజేశారు.

50 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 50 వేల ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.ఫిలిప్‌రాజు, ఎన్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పోస్టులు భర్తీ చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారన్నారు. ఇప్పుడు 6 వేలు పోస్టులు మాత్రమే భర్తీ చేస్తానని, వారికి రెండేళ్ల పాటు అప్రెంటిస్ విధానంలో నెలకు రూ.1200, రూ.1500 మాత్రమే జీతాలు ఇచ్చి వెట్టి చాకిరీ చేయిస్తామని ప్రకటించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఆసరా సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైయస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో పోలేకుర్రు పంచాయతీ సుంకటరేవు వద్ద శుక్రవారం ఆసరా కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను ఎంపిపి రాయుడు సునీత గంగాధర్ పర్యవేక్షించారు. ఆసరా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొంటున్నట్లు చెప్పారు. నాలుగో విడత వైఎస్‌ఆర్ ఆసరాలో భాగంగా మండలంలోని 1477 సంఘాలకు రూ.10 కోట్ల 75 లక్షలు ఆయా సంఘాల ఖాతాలకు జమ చేయనున్నట్లు ఎపిఎం సన్యాసిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్ష కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్ వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, కాశి లక్ష్మణస్వామి, పలివెల నాగేశ్వరరావు, నీలపాల శ్రీనివాస్, పెయ్యల శ్రీనివాస్, యానిమేటర్లు ఈశ్వరి బాయి, మంగమణి పాల్గొన్నారు. పోలేకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం జరగనున్న ఆసరా బహిరంగ సభ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడారు. వచ్చిన ప్రజల ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.